# ఓటర్ల విచిత్రాలు

ఈ ఓట్ల హడావిడిలో వోటర్లుచేసిన చిత్ర విచిత్ర విపరీతచర్యలు చూస్తున్నా, వింటున్నా భలే గమ్మత్తుగా ఉన్నాయి. యింత అమాయక ప్రజలకు వోటింగు హక్కు యివ్వడం మంచిదేనా? మన హిందూదేశ ప్రస్తుత పరిస్థితుల్లో వయోజన వోటింగు అమలు జరపడం ఎంతవరకు సమంజసము అనేది ఈ క్రింది విశేషాలు చదివాక పాఠకులే నిర్ణయించాలి.

ప్రతిపార్టీవారు మాపార్టీకి కేన్వాసు చేయి అంటే మాపార్టీకి అని మొదలు పెట్టారు. వీళ్ళబాధపడలేక నాకునచ్చిన పార్టీకి ఓట్లకోసం తిరగటం మొదలుపెట్టా. మొట్టమొదటగా మాయింట్లో పనిచేసే మనిషిని పలానా గుర్తుగల పెట్టెలో వెయ్యవే అంటే అది "యేమండోయ్ నన్ను యింకా నాలుక్కాలాలపాటు మీమీ యిళ్ళల్లో పన్చేసుకు బతకమంటారా? మరిగంటే జెయిల్లో కూకుంపెమంటారా?" అంది. నీ దుంపతెగ వోటువెయ్యమంటే జెయిలు అంటావేమిటే అంటే "అదంతా యేంటో మా వాడ కట్టోళ్ళంతా కమ్యూనిస్టోళ్ళకేస్తుండారు. అళ్ళగాని మెయికోకుంటే కొన్ని కట్టేసి లారిబచ్చులో పడేసి మా దేసిన్ని కొల్లోపడతోత్తారంట" అంటుంది. యింక నేను రోజూ పనిగట్టుకొని గంటసేపు కాగనా దాన్ని పలానా పార్టీకి వోటు చేయించలేకపోయా.

మా పక్కింటి పూర్వ సువాసినిని యేమండీ మీ వోటుకాం అని యింకా నేను పూర్తిచేయకుండానే, ఆవిడ "అవునమ్మా, అప్పు వోటు వేసేటప్పుడు మాత్రం మేం కావల్సివస్తాం వధవముండలం, ముష్టి పదమూడుమూళ్ళ మల్లు గుడ్డకి నానా అగచాట్లుపడి చస్తున్నాం. మాకేం అంచులు కావాలా? జరీలు కావాలా? రంగులు కావాలా? ముడిగుడ్డకోసం సిగ్గు విడిచి వెధవవాళ్ళందరూ నడిబజార్లో కొట్లముందు వరసగ్గా నుంచోడం; యింతా యేశిస్తే యే నలుగురికో యిచ్చి లేదు పొమ్మనడం" అని యింకా యింకా తెయ్యి చెరిగేస్తోంది. నన్ను మళ్లా నోరెత్తనియ్యలా.

ఒక గూడేనికివెళ్తే అక్కడ ప్రతివాళ్లు చెప్పిందంతా విని "యేం మీరెన్ని సెప్పినా యినం. మాకులంపెద్ద సెప్పింది సేత్తాం అయినా కోటేత్తే యేంతిత్తారూ? ఆనక యింతేయిచ్చినోరు అంటారేమో. యీదలు పోయిన గూరి మడిసికి అయిదేచి చొప్పనయిత్తే మద్దనోళ్లు దిగమింగి రెండేసి మా మొకాల పడేసినారు" అని అక్కడఉన్న మా మాట వొదిలి మధ్యన దిగమింగి వాళ్ళను అన్యాయంచేసిన కులపెద్దను కుమ్మొత్తడం సాగించారు.

బండీవాడిని యేవయ్యా నీ వోటు కాంగ్రెస్‌కిగాని ప్రజాపార్టీకిగాని వెయ్యవయ్యా అంటే వాడు నన్నొక వింతమృగాన్ని చూసినట్టుచూసి "యిదేంటండీ నేనేమన్నా పిచ్చోణ్ణనుకున్నారా? బలేవారే అవతల మా కమ్యూనిస్టులు తలకొక అయిదేసెకరాలు యిత్తోంటే, దమ్మిడీ యియ్యని ఈళ్ళకెందుకేత్తానండీ" అంటూ నన్నొక పిచ్చిదానిక్రింద జమకట్టేడు.

మా పాలేరుకి ఒకపెద్ద సమస్య యెదురయింది. వాడు యెక్కడో విన్నాట్ట పూరిపాకవాళ్లు చాలాచోట్ల గెలిచారని వెంటనే నాదగ్గరికివచ్చి "అమ్మాయిగోరూ పాకల్లోవాళ్లు పెపంసికొన్ని గెలిశారంటున్నారు, అదెలాగనండి మనూళ్లో పాకలవాళ్ళందరూ మీవోళ్ళని యుద్ధంలో ఓడిస్తున్నారండి?" అంటాడు. యిహ వాడికి యేంచెప్తే అర్థమౌతుంది?

యింక పోలింగు జరిగేచోట మాడాలి, మరీ తమాషాగాఉంది వ్యవహారం. ఒకావిడ పోలింగు గదిదగ్గరకువచ్చి అక్కడ కూర్చున్న యేజంట్లనీ వాళ్ళనీ మాసి "యేమండోయ్, యిది కాంగ్రెసు పెట్టేనా మరోహాటా?" అంటుంది. ఆవిడ ఉద్దేశ్యం ఒకక్కళ్ళు పెట్టె ఒకక్క గదిలో పెడ్తారని. యింకో ఆవిడ అన్నిపార్టీలు ప్రచారానికి పంచిపెట్టిన కాగితాలు, ఆవిడ సంబరున్న కాగితాలు ఒక సంచెడు తెచ్చి అవన్నీ బాలెటు పెట్టెలో వేస్తానంటుంది.

ఒకావిడ పూరిపాకగుర్తుగల పెట్టెలో వోటువెయ్యడానికివచ్చింది. యెసెంబ్లీకి వేసి, రెండోది పార్లమెంటుకి వెయ్యకుండా మళ్లా యెసెంబ్లీ బూతులోకి వెళ్తోంది. యిదేమిటమ్మాఅంటే దానిలో పూరిపాక పెట్టేలేదు, నేను దాన్లోతప్ప మరోదాన్లో వెయ్యను. అందుకని దీన్ని కూడా అందులోనే వేస్తానని అక్కడ పంతం. మరో ఆవిడ ఓటు పుచ్చుకొని యెంతసేపటికి లోపలి వెళ్ళదు. ఆఫీసరు వెళ్ళవమ్మాఅంటె, నేను నా వోటు గుడిసెలోనే వేస్తాను. నన్నక్కడికి తీసికెళ్ళమంది. యిందులోనే ఉంటుంది వెళ్ళవమ్మాఅంటె యేమిటయ్యా! నాకేం మతిలేదనుకున్నావా? యిది డాబాఅయితే గుడిసంటావు. అతి తెలివిపోతారు అదిగో బుల్లెమ్మా నీవైనా తీసికెళ్ళమని అక్కడి అమ్మాయిని అడిగింది. అక్కడివాళ్ళ పొట్టలు పగిలిపోయాయి. మొత్తానికి ఆవిడ వోటువెయ్యనేలేదు. ఒకావిడ "మీ పవిత్రమైన ఓటు" అన్నప్రచారంవిని ఒక పూలబుట్టలో యిన్ని పూలు, పసుపు, కుంకుమ, అక్షింతలు వగైరా సరంజామా తెచ్చింది. ఓటుని అక్కడ పెట్టెదగ్గిరపెట్టి "ఓం కేశవాయ నమహః" అని ఊరంత గొంతుతో పూజమొదలెట్టింది. యింకో ఆవిడ ఓటు వేసి దణ్ణంపెట్టి ప్రదక్షిణం చేసింది. వీళ్ళని యేమనాలో అర్థంకాలా అక్కడివాళ్ళకు.

ఒక ముసలమ్మ వేలుమీద సిరాచుక్క పెట్టేటప్పటికల్లా తేలుకుట్టినట్టు గిలగిల్లాడ్డం మొదలుపెట్టింది అంతా బంగారు పడి యేమిటేమిటి అంటె, "ఆవిడ" మావాడు యిందులో యేదో ద్రావకం పోస్తారు. అది మంటెత్తుతుందని చెప్పాడు నాయనా నిజమేగాబోలు అనుకున్నా" అని బుగ్గు మిటుకరించింది. యిల్లాంటివి యెన్ని జరిగాయో రాయాలంటే ఓ మహా రామాయణంఅంత అవుతుంది. యిందులో యే మాత్రం అబద్ధం కాని అతిశయం గాని కాదు. జరిగిన విచిత్రాల్లో బహుస్వల్పం మటుక్కే రాసేను. ★

శ్రీమతి దశిగ పార్వతి